# వాస్తవం

డెయిలీ.కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఆదివారం
04.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)





# సభకు రండి.. తేల్చుకుందాం



స్వంత పార్టీ ఎమ్మెల్యేల ప్రవర్తనపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

## ➤ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్


వివరాలు ..17లో..


సభకు రాకుండా తప్పించుకు తిరుగుతున్నారు

తోలుతీస్తామని.. ఇప్పుడేమో కుంటిసాకులా

కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు?

బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు.



# అత్యంత అవసరార్థులకు న్యాయం అందించాలి




సీజేఐ సూర్యకాంత్

**పాట్నా, జనవరి 3:** న్యాయవ్యవస్థలోని 'సహాను భూతి' న్యాయమైన సమాజాన్ని అన్యాయమైన సమాజం నుంచి వేరు చేస్తుందని, అత్యంత అవసరమైన సమాజాల వైపు న్యాయ ధోరణిని మలచాల్సిన అవసరం ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నొక్కి చెప్పారు. శనివారం పాట్నాలోని చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. 'చాలా మంది యువ న్యాయవాదులు విజయం సాధించడానికి పనికి, మార్గదర్శకాలకు, అంచనాలకు పూర్తిగా లొంగిపోవాలని నమ్ముతారు. కొంతకాలం పాటు తీవ్రమైన కృషి అనివార్యమే. కానీ అది మిమ్మల్ని మీరు కోల్పోయేలా మారకూడదు. చట్టం మీ జీవితంలో ప్రతి మూలనూ ఆక్రమిస్తే న్యాయానికి అవసరమైన సానుభూతి, విచక్షణను కోల్పోయే ప్రమాదం ఉంది' అని సీజేఐ అన్నారు. 'ఈ విశ్వవిద్యాలయం నుంచి బయటకు వెళ్లేటప్పుడు చట్టం కేవలం ఆర్థిక స్థోమత ఉన్న వారికే కాదు దాని అవసరం ఉన్న ఎవరికైనా ఉందని గుర్తుంచుకోండి. మీ నైపుణ్యాలను, ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగించడం మీ బాధ్యత. నేను తంచూ చెప్పినట్టుగా మీరు చట్టాన్ని నేర్చుకున్నారా లేదా అన్నది ప్రశ్న కాదు. దానిని తిరిగి రూపొందించడానికి, అది అత్యంత అవసరమైన సమాజాల వైపు న్యాయ ధోరణిని మలచడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అనేదే' అని ఆయన అన్నారు. న్యాయస్థానంలో ఉన్న ప్రతి కేసుకు పూర్తి విచారణ అవసరం లేదని, చాలా కేసులు మధ్యవర్తిత్వం, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పరిష్కారమవుతాయని సీజేఐ సూర్యకాంత్ అన్నారు. ఇటీవల చండీగఢ్‌కు వచ్చిన ఆయన మధ్యవర్తిత్వం, కేసు వర్గీకరణ ద్వారా పెండెన్సీని తగ్గించడం, డిజిటల్ సాధనాలను జాగ్రత్తగా అమలు చేయడం వంటి అంశాలపై మాట్లాడారు. న్యాయం భవిష్యత్తు సాధ్యమైన చోట చర్చల పరిష్కారంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం వల్ల సమయం, ఖర్చు తగ్గించడమే కాక బంధాలను పెంచుతుందన్నారు. న్యాయం కేవలం మాటల్లో సిద్ధాంతంగా కాకుండా వాస్తవంగా అమల్లో ఉండాలని, అది అవసరమైన వారికి నేలపై ఉండి పనిచేయాలని తెలిపారు.

# 14 మంది నక్సల్స్ ఎన్‌కౌంటర్

### ఛత్తీస్‌గఢ్‌లో రెండు చోట్ల కాల్పులు

**కొత్తగూడెం, జనవరి 3 :** భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. శనివారం ఛత్తీస్‌గఢ్ సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో ఇవి జరిగాయి. సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్, బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపిన వివరాల ప్రకారంసుక్మా జిల్లా కిష్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ బలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. మృ



తదేహాల తోపాటు ఒక ఏకే-47, ఒక రైఫిల్, ఇతర ఆయుధ, వస్తు సామగ్రి లభ్యమయ్యాయి. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. మృతుల్లో మోస్ట్ వాంటెడ్ డివిజన్ కమిటీ సభ్యుడు మంగ్తుతో పాటు హుంగా మడ్కం ఉన్నారు.

# సర్కార్ విద్యార్థులు న్యూస్ పేపర్లు చదవాల్సిందే

### యూపీ బాటలో రాజస్థాన్..

### అమలుకు ఉత్తర్వులు జారీ

### పిల్లల్లో పఠనాసక్తి, జనరల్ నాలెడ్జ్

### పెంచడానికి విద్యా శాఖ కృషి

**జైపూర్, జనవరి 3**: ఉత్తర్ ప్రదేశ్ తరహాలోనే రాజస్థాన్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వార్తాపత్రికల పఠనాన్ని తప్పనిసరి చేస్తూ రాజస్థాన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, పదజాలాన్ని మెరుగుపరచడం, ప్రపంచ జ్ఞానాన్ని పెంచే లక్ష్యంతో రాజస్థాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉదయపు ప్రార్థనా సమావేశంలో(మార్నింగ్ అసెంబ్లీ) కనీసం పది నిమిషాలపాటు వార్తాపత్రికలను వి



ద్యార్థులు చదవాలని డిసెంబర్ 31న జారీ చేసిన ఉత్తర్వులో రాజస్థాన్ ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి ప్రభుత్వ సీనియర్ సెకండరీ, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు తప్పనిసరిగా రెండు వార్తా పత్రికలను తెప్పించుకోవాలని, అందులో ఒకటి హిందీ, మరొకటి ఇంగ్లిష్ పత్రిక ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. అప్పర్ ప్రైమరీ స్కూళ్లు తప్పనిసరిగా కనీసం రెండు హిందీ వార్తా పత్రికలను తెప్పించుకోవాలని, వీటికి అయ్యే ఖర్చును రాజస్థాన్ విద్యా మండలి భరిస్తుందని తెలిపింది.

## ఇందిరా పార్క్ మహా ధర్నాకు

# బయలుదేరిన కాటారం ఫీల్డ్ అసిస్టెంట్లు

వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, తమ సమస్యల పరిష్కారం కోసం శనివారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయడానికి మండలం నుంచి బయలుదేరారు.ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ మహా ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్అసిస్టెంట్లకు , ఉద్యోగాలు రెగ్యులరైజ్తో పాటు వేతనాల పెంపు, పెండింగ్ బకాయిల చెల్లింపు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



కార్యక్రమానికి తరలి వెళ్ళిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడు ధర్మపురి మురళి,ప్రధాన కార్యదర్శి,చిట్యాల ప్రభాకర్, గజ్జల రాజమణి,రాజేష్ భూతం రాజబాబు,పప్పుల తిరుపతి,దుర్గం సమ్మయ్య సారోద్దిన్, రాజయ్య,బందెల స్వామి,తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అంగన్వాడి,మహిళ ఉపాధ్యాయురాల్లకి సన్మానం

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని,బాలికల విద్య కోసం సావిత్రి బాయి పూలే చాలా కృషి చేశారని,దేశంలోనే మొట్ట మొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు.సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను,అంగన్వాడి ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త మల్లేశం,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితాన్ని

# ఆదర్శంగా తీసుకోవాలి

హెచ్ఎం రాజేందర్



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని శనివారం రోజున సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆడ పిల్లలు చదువుకుని జీవితంలో గొప్పగా ఎదగాలని సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రీ అన్నారు.మద్నూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలో పాల్గొన్నారు.మహిళ ఉపాధ్యా యులను సర్పంచ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వట్నాల్ రమేశ్,హెచ్ఎం రాజేందర్,ఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి కర్రెవార్ రాములు, బండి వార్ గోపి,మేనాటి నాయకులు జావిద్ పటేల్, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై

# దృష్టి పెట్టిన ఉప సర్పంచ్



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో కొడిచిర గ్రామంలో ఉప సర్పంచ్ కృష్ణగౌడ్, గ్రామ పంచాయతీలో గల పలు వార్డులలో ఉన్న మురికి కాల్వల మరియు చెత్తను పరిస్థితిని పరిశీలించడం జరిగింది ని పేరుకుపోయిన మురికిని తొలగించుట కొరకై పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఉప సర్పంచ్ కృష్ణ గౌడ్ తెలియజేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్తో పాటు వార్డు మెంబర్ పరిశుద్ధ కార్మికులు ఉన్నారు.

# యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు నమ్మవద్దు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల

యూరియా అందుబాటులో ఉంది

యూరియా స్టాక్పై పత్రిక ప్రకటన విడుదల చేసిన

జిల్లా కలెక్టర్

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

యాసంగి పంట సాగు విస్తీర్ణం,రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు తయారు చేసామని,జిల్లాకు ఇప్పటివరకు 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని,మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు),ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు),డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్),ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం మన పెద్దపల్లి జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు.జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్ చేసుకొని,ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చుని తెలిపారు.ప్రతి మండలంలో సొసైటీలు,ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా,సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,జిల్లా యంత్రాగం,జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని,ఎటువంటి సమస్యలు ఉన్నా,మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు.



# భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు

పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

వాస్తవం:మంచిర్యాల





భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని జై పూర్ మండలం వేలాలలో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని,ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని తెలిపారు.ఎం.పి.లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని,జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులతో కలిసి భోజనం చేశారు.

# మానవత్వం చాటుకున్న టీచర్ జ్యోతి

ఇళ్లు కాలిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టీచర్ జ్యోతి

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి




సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి ఇళ్లు కాలిపోయిన నిరుపేద కుటుంబం దేశమైన మల్లయ్య కుటుంబానికి శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా టీచర్ జ్యోతి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా టీచర్ జ్యోతి మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవ అని మా వంతు చిరు సహాయంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలవడం జరిగిందని ఇంకా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించేవారు వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు,కాగా టీచర్ వృత్తిలో కొనసాగుతూ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టీచర్ జ్యోతిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామచంద్రం, గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, కార్యదర్శి సిద్దేశ్వర్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త, మహనీయుల ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాలిని యాదగిరి, కో కన్వీనర్ కనకరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : జైపూర్





ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ,విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా,సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జయంతి



వలిగొండ : వాస్తవం

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యా ఉద్యమానికి పునాదులు వేసిన మహనీయురాలని, సామాజిక సంస్కర్త, ప్రథమమహిళా ఉపాధ్యాయురాలని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగంధర్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ప్రజా ఫ్రంట్ మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్,దేగల అంజయ్య,సలిగంజి బిక్షపతి,పోలేపాక యాదయ్య,పిట్టల అంజయ్య, గౌలుసుల మల్లేష్,శీలం స్వామి,నరేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రమదానం



వలిగొండ : వాస్తవం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పరిశుభ్ర వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు తొలగించి,గుంతలు మట్టి పోసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ కుమార్, ఉపసర్పంచ్ మలుగ మాధవి, పంచాయతి కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు, సిబ్బంది బాబు తదితరులు పాల్గొన్నారు.

ఒడిపిలవంచలో చిన్న కాళేశ్వరం

# భూసేకరణ గ్రామ సభ



వాస్తవం : కాటారం

చిన్న కలేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ఆదివారంపేట చెరువుకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు,మైనర్ల తవ్వకాల నిమిత్తం భూ సేకరణ చేపట్టేందుకు శనివారం కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో ఒడిపిలవంచ గ్రామంలో 10.36 ఎకరాలు, ఆదివరంపేట గ్రామంలో 7.07 ఎకరాలు, గుమ్మళ్లపల్లి గ్రామంలో 46.33 ఎకరాలు, వీరాపూర్ గ్రామంలో 6.19 ఎకరాలుమొత్తం 71.15 ఎకరాల భూమి సేకరణ అంశంపై రైతులతో చర్చించారు.గ్రామ సభకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, పోలీసు శాఖ ప్రతినిధులు, మండల గిర్దావర్, మండల సర్వేయర్, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. భూములు కోల్పోతున్న రైతులు సభలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించగా, అధికారులు భూ సేకరణ ప్రక్రియపై వివరాలు తెలియజేశారు.

# విమర్శలకే పరిమితమైన అధికారప్రతిపక్షాలు

బిజెపి నాయకుడు చల్ల నారాయణ రెడ్డి

వాస్తవం : కాటారం

కాటారం మండల కేంద్రంలో కాటారం సబ్‌డివిజన్ పరిధిలోని బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ..మంథని నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని విస్మరించి విమర్శ ప్రతివిమర్శలతోనే కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు.ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో రెండు పార్టీలకూ గుణపాఠం చెబుతారని అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయాలని,కాటారం బస్టాండ్, వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్‌లు, వా



ర్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్,మహాముత్తారం మేడిపల్లి పూర్ణ చందర్, మలహార్ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్, జిల్లా నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి,కన్నెబోయిన ఐలయ్య యాదవ్,డోలి అర్జయ్య డాక్టర్ రఫీ, గంట అంకయ్య, చీర్ల అశోక్ రెడ్డి,శ్రీధర్, జిలేష్, సురేష్,తోడే వీర రెడ్డి, చీర్ల బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎర్ర

## సోమిరెడ్డి సన్మానించిన కొత్త రవి గౌడ్



మేడిపల్లి : వాస్తవం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంసర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ఎన్నికైన సందర్భంగా చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ సోమిరెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు ఎర్ర సోమిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

### జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన భద్రాచలం

# సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు

భద్రాద్రి కొత్త గూడెం : వాస్తవం

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా భద్రాచలం పట్టణంభద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్‌కు చెందిన జాతీయ సాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డివి శంకర్రావు హర్యానాలోని ఫరీదాబాద్‌లో జరిగే జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు.ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన శంకర్ రావు ఈ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ ఎంపికైన క్రీడాకారుడు గతంలో కేరళలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్‌లో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది.ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారుని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు



వి మల్లేష్,జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు,భోగాల శ్రీనివాస్ రెడ్డి,పట్టణంలోని పలు క్రీడా సంఘాలు,పట్టణ ప్రముఖులు,రాజకీయనాయకులు,గ్రీన్ భద్రాద్రి సభ్యులు ,శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు,సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

### మాజీ మంత్రి హరీష్ రావును

## కలిసిన సంతోష్ రెడ్డి



వాస్తవం : జగదేవపూర్

సిద్దిపేట జిల్లా చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు బి ఆర్ ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకుడు ఆలేటి సంతోష్ రెడ్డి శనివారం మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూమా ఆత్మీయ నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు.

# భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి

స్త్రీల విద్యాభివృద్ధికోసం

కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ .

మేడిపల్లి : వాస్తవం




శనివారం నాడు బోడుప్పల్ సర్కిల్,పీర్జాదిగూడ డివిజన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. సావిత్రి భాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..స్త్రీ పురుషులు కుల మతాలకు అతీతంగా విద్యను అభ్యసించాలని సహజమైన హక్కు ఉంటుందని అందుకే అందరూ చదవాలని అందరూ సమానంగా బ్రతకాలనీ అనునిత్యం తపించిన సామజిక విప్లవ మాతృ మూర్తి సావిత్రి భాయి పూలే. నేటి సమాజంలో సావిత్రి భాయి ప్రాముఖ్యత చాల గొప్పది.1831 జనవరి 3 న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నంగావ్లో సావిత్రి భాయి జన్మించారు. 1847 నాటికి భర్తతో కలిసి బాలికల కోసం పుణేలో మొట్ట మొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడుం దటం కొందరికి నచ్చకపోవడంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పాల్పడ్డారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళువిసరడం,అసభ్య పదజాలం వాడటం వంటివి చేసారు. అయిన కూడా ఎక్కడ భయపడకుండా తాను అనుకున్న పనిని చేయడానికి ఎంతో సాహసం చేసారు. ఎక్కడ వెనకడుగు వేయకుండా బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధికోసం పని చేసారు. 1852లో మహిళా సేవా మండల్ పేరుతో మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్షత అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, బాలికలు అందరూ తమ పిల్లలే అని భావించారు. 1874 లో ఒక వితంతువు బిడ్డని పూలే దంపతులు దత్త పుత్రుడిగా స్వీకరించారు.ఆ బిడ్డకు యశ్వంత్ అని పేరు పెట్టి పెద్దవాడిని చేసి డాక్టరు చేసారు.1873 లో "సత్య శోధక్ సమాజ్ మహిళా విభాగం" పేరుతో కులాంతర వివాహాలు అనేకం జరిపించారు.తన భర్తతో పాటు తాను అనేక అవమానాలు,కష్టాలు అవమానాలు ఎదుర్కొన్నారు.తన వ్యక్తిగత జీవితాన్ని బాలికల చదువు కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం త్యాగం చేసారు.అనాథ స్త్రీలకు, పిల్లలకు, శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేసారు.1890 లో భర్త జ్యోతి రావు పూలే మరణిస్తే తానే అంత్యక్రియలు చేసారు.1896, 97 సంవత్సరంలో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేసేసాయి. ఇటువంటి పరిస్థితుల్లో పేదలకు జోలె పట్టి కరువు ప్రాంతాలకు విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకినటువంటి పేదలకు దగ్గరుండి సేవలు అందించారు. వారి కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు .వేల మందికి భోజనాలు పెట్టారు.1897 మర్చి 10 న ఒక పిల్లవాడికి సేవ చెస్తూ ఉండగా ఆమెకి ఆ వ్యాధి సోకి మరణించడం జరిగింది. సావిత్రి భాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, త్యాగం, సేవ, నిబద్ధత, కలిగిన మహిళ ఆధునిక భారత దేశ చరిత్రలో ధ్రువతారల వెలుగొందుతూనే ఉంటారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చిన్న, ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు అరవింద్ ,క్రిష?, సాయి,రాజు,శృతి, జ్యోతి,ప్రమీల,సుజాత,వెంకట్, రాము,తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్ పాలకవర్గాన్ని అభినందించిన హరీష్ రావు

వాస్తవం : జగదేవపూర్

ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కుడిదుల రజిత భారీ మెజార్టీతో గెలవడంతో శనివారం నూతన పాలకవర్గం మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు వార్డు సభ్యులు మల్లేశం,అశ్విని,నీరజ,రాధ,పద్మ,అశోక్,లక్ష్మి, శ్రీరామ్ రెడ్డి,ఆంజనేయులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పాలకవర్గానికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. సర్పంచ్ రజిత మాజీ మంత్రి హరీష్ రావుకు పూల బోకేను అందించి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తిగుల్ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రజితను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ కార్యకర్తలు ఇలాగే సమిష్టిగా పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ





కోటయ్య, మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మధుసూదనా చారి,వెంకట్ గౌడ్, అశోక్,నరసింహారెడ్డి,లచ్చిరెడ్డి,ఈశ్వర్,ఐలయ్య,అశోక్ నాగరాజు,కరుణాకర్,నరసింహులు,అయ్యాలం,రమేష్, భూమయ్య,గిరిధర్ రావుసత్తయ్య,మహేష్,నిఖిల్ రెడ్డి, శ్రీనివాస్,కనకయ్య,వెంకట్,నాగరాజ్,పరశురాం, జోసెఫ్,మాజీ వార్డు సభ్యులు బాలమణి, పరమేశ్వరమ్మ పాల్గొన్నారు.

## ఫోర్ ఫ్యాషన్ స్టాల్ లైఫ్ స్టైల్‌ను

# ప్రారంభించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**

**మహిళలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి**

మేడిపల్లి : వాస్తవం

జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి ప్రాంతంలో గల ఎం కె బి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు పోరెడ్డి కవిత రెడ్డి,చిలుముల రజిత రెడ్డి ఆధ్వర్యంలో వి ఫోర్ ఈవెంట్స్ నిర్వహించిన ఫ్యాషన్ సెషన్ టు లైఫ్ స్టైల్ కార్యక్రమం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, షాపింగ్‌ను ఒకే వేదికపై అందిస్తూ ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించింది.ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు స్థానిక వ్యాపారాలకు, మహిళలకు ప్రోత్సాహంగా నిలుస్తాయని పేర్కొంటూ నిర్వాహకులనుఅభినందించారు .నిర్వాహకులు మాట్లాడుతూ వివిధ రకాల ఫ్యాషన్ స్టాల్స్, లైఫ్ స్టైల్ ఉత్పత్తులు, హ్యాండ్‌మేడ్ ఐటమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని జనవరి 3, 4 రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని షాపింగ్ చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన





కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,సామల సందీప్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, బాలరాజు, యాసరం శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, సతీష్ గౌడ్, జగన్ రెడ్డి, వరికల్ శ్రీనివాస్, మల్లం వెంకటేష్ గౌడ్, కిరణ్ నాయక్, బత్తుల కిరణ్, పాశం నరేందర్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తికి

# నూతన సంవత్సరపు శుభాకాంక్షలు





వాస్తవం: వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజకు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గంతో శనివారం శాలువాతో సన్మానించి, 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, ఆనందోత్సవాల మధ్య జీవితం గడపాలని కోరారు. అదేవిధంగా వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి,ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్,గోగికార్ శ్రీనివాస్,గుజ్జె మనోహర్, కనికరపు శ్రీనివాస్,సాగరం శ్రీధర్,తమిరి అన్నపూర్ణ మొగిలి సుజాత, పడిగెల మమతా,తదితరులున్నారు.

# అంగన్వాడి సెంటర్లో ఫ్యాన్ విరాళం

వాస్తవం : మద్నూర్



కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని సుల్తాన్ పేట్ గ్రామంలోని ఒకటవ అంగన్వాడి సెంటర్కు ఫ్యాన్ లేదని అంగన్వాడీ టీచర్ భారతి తెలపడంతో తన వంతు సహాయంగా నేను చదువుకున్న నా మొదటి పాఠశాల ఈ అంగన్వాడి కేంద్రం అని తన వంతు సహాయంగా ఫ్యాన్‌ను విరాళంగా అందజేయడం జరిగింది. అదే గ్రామానికి చెందిన గైక్వాడ్ నాందేవ్ శనివారం విరాళంగా అం గన్వాడి టీచర్ భారతికి ఫ్యాన్ అందించారు.నా మొద టి గురువు అంగన్వాడి టీచర్ భారతి నాకు చెప్పడం నేను ఫ్యాన్ ఇవ్వడం నాకు చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. ఫ్యాన్ విరాళంగా ఇచ్చినందుకు అంగన్వాడి టీచర్, పిల్లలు, బాలింతలు ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాము లు ఉన్నారు.

# రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

వాస్తవం : గోదావరిఖని

రామగుండం నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. రా మగుండం కార్పోరేషన్ ఎన్నికల నేపథ్యంలో కార్పోరేషన్ పరిధిలో బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని డివిజన్ వారిగా సమన్వయకమిటిలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. రెండు సంవత్సరాల కాలంగా రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పేరిట చేస్తున్న విధ్వంసం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేరవేర్చ కుండా ప్రజలను మోసాలకు గురిచేసిన విధానాలను ప్రతి ఇంటికి తీసుకువేళ్లేలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లను వార్డు మెంబర్లకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందని రామగుండం నియోజకవర్గం లోని మాజీ



ప్రజా ప్రతినిధులు, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

# పంజా విసురుతున్న మాంజాలు..తెగుతున్న పీకలు

## పరోక్షంగా బాధితులపై హత్యాయత్నమే

## చైనా మాంజా చేస్తున్న గాయాలతో

## గాల్లో కలుస్తున్న పక్షుల ప్రాణాలు

వాస్తవం : రాజేంద్రనగర్

పంజా విసురుతున్న చైనా మాంజా పీకలు కోసి ప్రాణం మీదికి తెస్తోంది.సంక్రాంతి పండుగలో భాగంగా పతంగులను ఎగురవేసే వేడుకలు, సంప్రదాయాలు కొన్ని ఏళ్లుగా జరుగుతున్నాయి. కానీ ఈ పండుగ వేడుకలలో చైనా మాంజ ప్రవేశించిన తర్వాత జనాల పీకలు కోతకు గురవుతున్నాయి. గాజు పొడిని పూసిన నైలాన్, సింథటిక్ దారాలను చైనా మాంజా తయారీకి వాడుతారు. ఇది పూర్తిగా చట్ట వ్యతిరేకం.ఎగురవేసే వారు వారి పతంగు తెగకుండా ఎదుటి వారి పతంగును తెంపడానికి ఈ మాంజాను వాడుతుంటారు. మాంజా గట్టిగా, పదునుగా ఉండడంతో ప్రమాదాలకు దారితీస్తుంది.ప్రతి ఏటా సంక్రాంతి సమయంలో మాంజా చుట్టుకుని పిల్లలూ,పెద్దలు,గాయపడుతున్నారు.ప్రాణాలను సైతం కోల్పోతున్న సంఘటనలు ఉన్నాయి.రోడ్డుపై వెళ్తుంటే ఎక్కడినుండి వచ్చి పీక కోస్తుందోనని భయంతో జనాలు ప్రయాణాలు కొనసాగించాల్సి వస్తున్న పరిస్థితి నెలకొంది.తమ బాధను వ్యక్తపరచలేని పక్షుల వ్యధ వర్ణనాతీతం. గాజు పూతతో కూడిన చైనా మాంజా తీగ వల్ల లెక్కలేనని పక్షులు గాయపడుతూ చనిపోతున్నాయి. ఇది మానవులకు, పర్యావరణానికి ముప్పుగా పరిణమించింది.చట్ట వ్యతిరేకమని తెలిసినా చైనా మాంజా అమ్మడం వినియోగించడం పరిపాటైపోయింది. చైనా మాంజా అమ్మినవారు వినియోగించిన వారు పరోక్షంగా పీకల కోతకు గురవుతున్న బాధితులపై హత్యాయత్నం చేస్తున్నట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. తాజాగా షాద్ నగర్లో దంపతులు మాంజా కోతకు గురయ్యారు. భద్రాద్రిలో కృష్ణారావు, పాతబస్తీ నవాబ్ సాబ్ కుంటలో జమీల్, దిల్ షుక్ నగర్‌లో అశోక్ ఇలా పల్లె పట్నం అని తేడా లేకుండా చైనా మాంజా కోతకు గురవుతున్నారు. వీరంతా ద్విచక్ర వాహనంపై రోడ్డుపై



ప్రయాణం కొనసాగించడమే చేసిన తప్పా అనే సందేహం కలుగుతుంది. పోలీసులు ఎప్పటికప్పుడు చైనా మాంజా వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నా ఫలితం కనిపించడం లేదు. చైనా మాంజా విక్రయిస్తే ఏడు సంవత్సరాల జైలు పదివేల జరిమానా తో పాటు కఠినమైన శిక్షలు ఉంటాయని పోలీసులు హెచ్చరిస్తున్నా కొంతమంది కేటుగాళ్లు లెక్క చేయడం లేదు.

# రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుదల

## జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్

వాస్తవం : ఇల్లంతకుంట

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థులకు అవగాహన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండడంతో పాటు జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలను నడిపేవారు హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,రాంగ్ రూట్‌లో వెళ్లకూడదన్నారు.జీవితం అమూల్యమైనదని అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయిన వారు అనేకమంది ఉన్నారని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని. 18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన అనంతరమే తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వాలన్నారు.అధిక వేగం ప్రాణాల మీదికి తెస్తుందని. ఇంట్లో తమకోసం ఎదురు చూసేవారు ఉన్నారని వాహనదారులు గుర్తుంచుకోవాలన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాల స్థాయిలోనే వాహనాలు నడుపుతున్న విద్యార్థులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ పాఠశాల నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, సర్పంచ్ మామిడి రాజు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయిని ప్రేమలత, మోటార్ వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయ





తనిఖీ అధికారులు రజిని,పృథ్వీరాజ్ వర్మలతో పాటు జిల్లా పరిషత్ పాఠశాల, వాణి నికేతన్, వివేకానంద పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలను సన్మానించిన

# మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

సావిత్రి బాయి పూలే తన 17 ఏళ్ల వయస్సులోనే బాలికల కొరకు ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేశారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో ఆమె చదువుకోవడమే కాకుండా బాలికల చదువు కోసం పోరాటం చేశారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసి, దేశంలోనే తొలిబాలికల పాఠశాల ప్రారంభించి, బాల్య వివాహాలపై అలు పెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం జనవరి 3 న అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించిన సందర్భంగా విద్యార్థినివిద్యార్థుల భవిషత్తుకు తమవంతుగా విద్యా బుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయురాయులను ఈ సందరరేగా సన్మానించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయురాలను శనివారం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలియ జేశారు.చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ...విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాక విద్యార్థినీ విద్యార్థులు చెడు మార్గాల్లో ప్రయా ణించకుండా సక్రమ మార్గంలో పయనించేలా పలు సూచనలుచేస్తూ, మంచిబాటలో పయనించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని ఉపాధ్యాయురాలని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధా



నోపాధ్యాయులు బి బన్నాజితో పాటు పాఠశాల సిబ్బంద,ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్,వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్ సగ్గు రాహుల్,పసుల శ్రీనివాస్, అన్నం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

వాస్తవం : వేములవాడ

మొట్టమొదటి ఆదర్శ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే....సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. సావిత్రిబాయి పూలే (3 జనవరి 1831 – 10 మార్చి 1897) మహారాష్ట్రకు చెందిన ఒక భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త , కవయిత్రి. ఆమెను భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పరిగణిస్తారు. ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి, భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె ముఖ్యమైన, కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల వేములవాడలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సుమారు 200 సంవత్సరాల క్రితమే విద్యాభివృద్ధి కోసం తమ జీవితాన్ని అంకితం చేసినటువంటి ఆదర్శ మహిళ గురించి విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత సమాజంలో సైతం ఎంతోమంది భిక్షాటనకు బాల కార్మికులుగా మారుతున్న ఈ రోజుల్లో కూడా కొంతమందికి పూర్తిస్థాయి విద్య అందడం లేదు. అలాంటిది సుమారు రెండు శతాబ్దాల క్రితమే కృషి చేయడం చాలా గర్వకారణం, గొప్ప విషయం అని తెలియజేశారు. పిల్లలందరు ఆనాటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. కష్టాలను ఎదుర్కొని తట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించడానికి ఇప్పుడు నేర్చు కునేటువంటి విద్య ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు ఇప్పుడు ఫౌండేషన్ కోర్సులను అందించడం జరుగుతుందని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి సారథ్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సూచనలు,సలహాలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నో ప్రత్యేకమైన కార్యక్రమాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ముందుకు తీసుకెళుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మహిళల భద్రత కోసం షీ టీంలు,కేజీబీవీలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ రిజర్వేషన్లు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్ సౌకర్యం, ఉచిత సిలిండర్ లాంటి అనేక కార్యక్రమాలను మహిళలకు అందిస్తూ సావిత్రిబాయి పూలే ఆదర్శాలను తెలంగాణ





ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా బాలల బాలల పరిరక్షణ అధికారి కవిత, జిల్లా లీగల్ ఆఫీసర్ అంజయ్య, జెండర్ స్పెషలిస్ట్ దేవిక, ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి

వాస్తవం : శేర్లింగంపల్లి

ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఘనంగా జరిపింది.శనివారం రోజున సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో వి .అనిత అధ్యక్షతన ఎంఎనగర్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర నాయకులు తాంద్ర కళావతి, పి భాగ్యమ్మ పూల మాలవేసి వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు అదేవిధంగా సమాజం కోసమే జీవించి సమాజం కోసమే మరణించిన వ్యక్తి మాత్రమే సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలేను స్త్రీలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు స్త్రీలను కుటుంబాలకు చెందిన ఆస్తులుగా భౌతిక లైంగిక అవసరాలకు ఆర్థిక ప్రయోజనాలకు ఒక యంత్రంగా మాత్రమే చూసే పరిస్థితులు ఈనాటి సమాజంలో ఉన్నాయని వాటన్నిటిని నిలదొక్కుకొని స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని అదేవిధంగా స్త్రీల జీవన స్థితిగతులు విద్య నేర్పుట ద్వారానే సాధ్యమవుతుంది, అలాగే సావి



త్రిబాయి పూలే సమాజంలో ఆ సమతల మీద అలుపెరుగని పోరాటం చేశారని,బడుగు బలహీన వర్గాలకు విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరారు. ఈ జయంతి కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు కుంభం సుకన్య,శివాని,ఇందిర రాణి పుష్పలత,సుల్తానా బేగం ,రజియా బేగం గీత లక్ష్మీ, అమీనా బేగం, రాణి యువజన సంఘ నాయకులు వనం సుధాకర్,టీ.అనిల్ కుమార్,ఇస్లావత్ దశరథ్ నాయక్,డి. మధు సూదన్, పల్లె మురళి, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'గాయత్రి విద్యానికేతన్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం'

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం2026 సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా మధు సార్ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు,రోడ్డు మీద పాటించాల్సిన ట్రాఫిక్ సంకేతాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్పష్టంగా వివరించారు.అలాగే విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి,భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలని ప్రోత్సహించారు.అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ కేవలం ట్రాఫిక్ సిబ్బందే కాకుండా ప్రతి వ్యక్తి స్వీయ సంరక్షణ నియమాలు పాటించినప్పుడే ప్రమాదాలను



నివారించవచ్చని తెలిపారు.రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎలా చెల్లాచెదురు అవుతున్నాయో హృదయాన్ని తాకే విధంగా వివరించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్,వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక,ఉపాధ్యాయు లు,విద్యార్థులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



వాస్తవం : రామగిరి

రామగిరి మండల బీసీ సంఘం, టియుఎఫ్,ప్రగతి, పాఠశాలలో అదేవిధంగా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు కవి,రచయిత,సోషల్ వర్కర్,నూనె రాజేశం,పోతు జ్యోతి రెడ్డి,అబ్బు కేశవరెడ్డి,జనగామ రవికుమార్ మాట్లాడుతూ,భారతదేశ మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఈ దేశంలోని అన్ని వర్గాల మహిళలకు చదువును అందించిన గొప్ప మాతృమూర్తి అని అన్నారు.అలాగే తన పిల్లలు కాకుండా సమాజంలోని ప్రజలైన పిల్లలకు చదువు అందించిన మొట్టమొదటి మహిళల గురువు అని మహిళలు అన్ని రంగాల్లో ఈ రోజు చదువు ఉద్యోగ రాజకీయ ఉన్నారంటే దానికి మూల కారణం సావిత్రిబాయి పూలే చివరకు పేగు వ్యాధితో బాధపడుతూ,మరణించడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నల్లూరి లింగయ్య,కదర కళాధర్ రెడ్డి,కొలిపాక సారయ్య,చెలుకల జవహర్,కె ఐలయ్య,కొలిపాక రాజ్యలక్ష్మి,కొండ సమ్మయ్య,కొదురుపాక రామచందర్,అదేవిధంగా ప్రగతి పాఠశాల ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినీలు గోవర్ధన్ రావు,స్వాతి,కోమలత,రజిత, ఇందిరా,అపూర్వ,శ్యామల,శైలజ,జ్యోతి,మౌనిక,ఉషా,రమ్య, బిందు,వసంత,విద్యార్థిని,విద్యార్థులు అలగే నాయకులు అసంతిరుపతి,బొంకూరి పోశం,ఇరుగురాల సంతోష్, మల్యాల మోహన్ గౌడ్,సదానందం,కన్నూరి సది,ఆసం రాజు,గుండ శంకరయ్య,దొడ్ల సంతు,బూస కనకయ్య,ఒడితల శ్రీనివాస్,బర్ల కనకయ్య పాల్గొన్నారు.

# మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ




మహిళలు చట్టాల పట్ల కొంత అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జైలు లీగల్ సర్వీస్ అథారిటీ సంయుక్తంగా మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వ అర్జెంటు స్కీములు,చట్టాల పట్ల అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ వంగార భవానితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మన చుట్టుపక్కల జరిగే హింస,చట్ట విరోధ కార్యక్రమాలను అడ్డుకోవడానికి మనవంతు ప్రయత్నం చేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, జిల్లా బీసీ సంఘం చైర్మన్ అధికారి రంగారెడ్డి జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఏర్పడి సత్యనారాయణ డిపిఎంలు వెంకటరమణ కే రవి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిసిసి అధ్యక్షులు రఘునందన్ రెడ్డి ఆదేశాల మేరకు మహనీయురాలు దేశ మొట్టమొదటి మహిళా అణగారిన వర్గాలో ఆశల జ్యోతి చదువుల తల్లి మహాత్మా జ్యోతీ రావు సావిత్రి బాయ్ పూ లే జయంతి సందర్భంగా పాత బస్టాండ్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వారి విగ్రహాలకు ఘనంగా పూలమాలలు వేసి వారిని స్మరించు కుంటూ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మహిళా శక్తికి మార్గదర్శి సావిత్రిబాయి

## డా కూరపాటి రాధిక

వాస్తవం:హన్మకొండ జనవరి 3



హన్మకొండలోని కూరపాటి ఆసుపత్రిలో ఘనంగా సావిత్రి పూలే 195వ జయంతి నిర్వహించారు. డా కూరపాటి రాధిక సావిత్రి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సామాజిక విప్లవకారిని, స్త్రీ విద్యకు మార్గదర్శకురాలు అన్నారు. మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఒక వ్యక్తి మాత్రమే కాదు ఆమె ఒక ఉద్యమమని మహిళల కు విద్య అవసరం లేదన్న అంధ విశ్వాసాలు ప్రబలంగా ఉన్న కాలంలో ఎన్నో అవమానాలు, అవరోధాలు, ఎదుర్కొంటూ కూడా ఆమె ధైర్యంగా ముందుకు సాగాలని కీర్తించారు. విద్య ఆయుధమని నమ్మి బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించి సమా జంలో సమానత్వానికి బలమైన పునాది వేశారని కొనియాడారు. విద్య లేకుండా విముక్తి లేదు అన్న సందేశాన్ని తన జీవితముతోనే నిరూపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఆమె చూపిన మార్గంలో నడవడం అంటే ప్రతి బాలికకు విద్యా ప్రతి మహిళకు గౌరవం ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడమే అని అన్నారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా డా కూరపాటి రాధిక మహిళ డాక్టర్స్‌ను నర్సింగ్ స్టాఫ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా కూరపాటి రమేష్,డా కె వీరస్వామి, డా చందా మల్లయ్యా,సుమన్, రాములు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సపోర్ట్ కమిటీ సభ్యులు తల్లుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్య ఆయా భాగ్య,చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

## కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో సైకిళ్ళు

వాస్తవం : చందుర్తి



చందుర్తి మండలం నర్సింగాపూర్,మూడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. .ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణి చేశారని,పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నారని,ప్రాథమిక పాఠశాలల విద్యా ర్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు, పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే ఎంపి బండి సంజయ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు ఎక్కువ శాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని అలాంటి వారు తమ పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు, ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారన్నారని,బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్, సర్పంచ్ లు మరాఠి మాలిక్, ఉప సర్పంచ్ జీవన్ రెడ్డి , మూడపల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ చిలుక మల్లేశ్వరి-అంజిబాబు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్, బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్ పొంచెట్టి రాకేష్,పెరుక గంగరాజు, చింతకుంట గంగాధర్, తిరుమల్ రెడ్డి, కమలాకర్ సాగర్, పెరుక రంజిత్, మల్లేశం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని సీఐ తనిఖీ

వాస్తవం : గోదావరిఖని

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన ఎస్బీఐ బ్యాంక్, న్యూ అశోక్ థియేటర్ పక్కన యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న బ్యాంక్,రమేష్ నగర్‌లోని యూ ఓని యన్ బ్యాంక్ లలో,గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్,బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్,ఇండియన్ బ్యాంక్ అలహాబాద్ బ్యాం క్ మార్కండేయ కాలనీ, గాయత్రి బ్యాంక్ లక్ష్మీ నగర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లక్ష్మీనగర్, ఎటిఎం సెంట ర్ లను గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారె డ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ ఐ అనూష, క్రైమ్ పార్టీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు. నేరా నియంత్రణ ముందస్తు చర్యలలో భాగంగా బ్యాంక్, ఎటిఎం సెంటర్లలో అలారం పనిచేసేలా చూడాలని, అదేవిధంగా హై రిజల్యూషన్ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ అవి పని చేస్తున్నా యా లేదా తప్పనిసరిగా చెక్ చేయాలనీ సూచించి అందులో రికార్డు అయినా దృశ్యాలు, ఫోటో లు చెక్ చేయడం జరిగింది. ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాలు వలన నిందితులను గుర్తించడానికి, అను మానాస్పద వ్యక్తులు బ్యాంకు ఏటీఎం పరిసరాల్లో



తిరిగినా కూడా గుర్తించే అవకాశం ఉంటుందని సీఐ బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించా రు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పా టు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకు ల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసు కోవాలని ఈ సందర్భంగా సూచించారు. బ్యాంక్ కు వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సీఐ సూచించారు.

## బహుజన సేన ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

**వేములవాడ పట్టణంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి: జింక శ్రీధర్**




వాస్తవం : వేములవాడ

బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్గనైజేషన్ ఆ ధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో భారతదేశ తొలి మ హిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళా విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. కుల, లింగ వివక్షల మధ్య మహిళలకు విద్య అందించేందుకు ఆ మె చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శమని పేర్కొ న్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆమె జీవిత చరిత్రను తెలుసుకుని స్ఫూర్తి పొందాలని అన్నారు. అలాగే విద్యనే సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన ఆయుధమని, సావిత్రిబా యి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. వేములవాడ పట్ట ణంలో పూలే దంపతుల స్ఫూర్తిని అందించడం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రి పూలేల విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి.రాజరత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, హమీద్ పిడి, గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీకాంత్, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలకం**

**గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ×, ×× ఆధ్వర్యంలో గిరిపల్లి గ్రామంలో నిర్వహించ ను న్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం శనివారం ఉదయం 11 గంటలకు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. అనిత అబ్రహం అధ్యక్షత వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిరి పల్లి సర్పంచ్ పోసాని లావణ్య, ఉపసర్పంచ్ కొత్తపేట బిక్షపతి,గ్రామ కార్యదర్శి అజరుద్దీన్ మహమ్మద్, ధర్మారె డ్డిపల్లి సర్పంచ్ కసమల్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ బెల్దే ముత్యాల గౌడ్, గ్రామ కార్యదర్శి బి. పరమేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాటా ్లడుతూ... విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినం దనీయమని తెలిపారు. అనిత అబ్రహం మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ శిబిరాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంపై అవగాహన పెంపొందించడానికి దోహద పడతాయని తెలిపారు. శిబిరంలో విద్యార్థులు చురుకు గా పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేయా లని కోరారు.ఈ శిబిరాన్ని డా. పి. సౌజన్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, యూనిట్ ×, డా. కె. సరోజ ఎన్ఎ స్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, యూనిట్×× ఆధ్వర్యంలో బోధనా, బోధనేతర సిబ్బంది సహకారంతో నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమానికి సహాయము అందించిన హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి జయరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొంది స్తూ, సమాజ సేవకు నాంది పలుకుతూ విజయవం తంగా ముగిసింది అని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునికి పరామర్శ



వాస్తవం : రామగిరి

శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల శ్రీపాద రావు,వారికి ఇటీవల కాలుకు గాయమై సర్జరీ కాగా వారిని పరామర్శించిన రత్నాపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండు అంజన్న,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోశం,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్,మండల యువజన నాయకులు భోగే ప్రకాష్,జక్కుల రాజేష్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పరామర్శించారు

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి



### ముఖ్య నాయకుల సమావేశంలో చంటి

వాస్తవం : ఆందోల్

త్వరలో జరగబోయే అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలకు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం నాడు సంగుపేట లోని లక్ష్మీనరసింహ గార్డెన్ లో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడానికి నాయకులు ఇప్పుడు నుండి కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలిపారు. ఏది ఏమైనా మున్సిపాలిటీలో మెజార్టీ స్థానాలకు కైవసం కోసం ప్రతి ఒక్క టిఆర్ఎస్ నాయకుడు కృషి చేయాలని తెలిపారు చేయాలని ఈ కార్యక్రమంలో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు జయపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, డిబి నాగభూషణం మాజీ ఎంపీపీ రామాగౌడ్, పార్టీ అధ్యక్షులు చాపల వెంకటేశం సారా శ్రీధర్ లక్ష్మీకాంతరెడ్డి, మాచర్ల విజయకుమార్, నాయకులు పట్లూరి శివ శేఖర్, పింటూ , సంతు, జిన్నా విజయకుమార్, నాగరత్నం గౌడ్, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



వాస్తవం : సిరిసిల్ల

నూతన సంవత్సరం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సేషన్స్ జడ్జ్ పి నీరజ ని రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి టి వెంకటి, సీనియర్ న్యాయవాదులు శనివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా జిల్లా జడ్జి పి నీరజ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు,న్యాయవాదులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## మహిళల విద్య కోసం సావిత్రి భాయ్ పులే త్యాగం మరువలేనిది

### సర్పంచ్ స్నేహ దుర్గయ్య

వాస్తవం : కోదాడ

ఈ దేశంలోని మహిళల విద్య కోసం సావిత్రిబాయి పులే త్యాగం మరువలేనిదని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శనివారం భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్నేహ దుర్గయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల విద్య కోసం సావిత్రిబాయి త్యాగం విద్యనే ఆయుధంగా చేసుకొని సమానత్వం కోసం పోరాడిన ఆయన జీవితం దేశ మహిళలందరికీ మార్గదర్శకమని తెలిపారు . విద్య ద్వారానే మహిళలు, బలహీన వర్గాలు, స్వాలంబన అభివృద్ధి సాధ్యమని తెలిపినారు. విద్యావంతులైన మహిళలు సామాజిక రుగ్మతల



నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్ శెట్టి కోటేశ్వరరావు ,9వ వార్డు నెంబర్ బండి చిన్నకోటయ్య, మాజీ సర్పంచ్ పొట్ట విజయ కిరణ్, గురవయ్య, కాసాని సత్యం, లక్ష్మయ్య, ధన మూర్తి, కే వెంకన్న ,ఎం కృష్ణారావు ,స్రవంతి, శ్రీను, శ్రీనివాసరావు ,కొండలు, నాగస్వరూప, పాండు, ఉపాధ్యాయులు లు ఆశా వర్కర్లు ,సిబ్బంది, ఏఎన్ఎం, సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

వాస్తవం : అడ్డగూడూరు

సూర్యాపేట నుండి లక్ష్మీదేవికాల్వ గ్రామానికి పాఠశాల వేలలో ఉదయం సాయంత్రం బస్ సౌకర్యం విద్యార్థుల కు కల్పించాలని శనివారం సూర్యాపేట డిపో మేనేజర్ ను కలసి గ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావు ఈ మేరకు వినతి అందజేశారు.తిరుమలగిరి ,చిర్రగూడూరు ,కోటమర్తి ,అడ్డగూడూరు, ధర్మారం, లక్ష్మీదేవికాల్వ మీదుగా వేయాలని కోరారు.



## పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

### బీసీసంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్, బీసీ జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని జాతీయ బీసీసంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు.పెద్దపల్లి చౌరస్తా లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కందుల సదా శివులు,బీసీ జెఏసి రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్ నేత, జాతీయ బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు,కవి రచయిత భాస్కర్ యాదవ్, బీసీ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ రాజేశం పటేల్రాజ్ కుమార్ యాదవ్ మొదలైన వారు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించి పూలదండలు వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నేతలు మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చందుమండల కేంద్రంలోని పిఎం శ్రీ మండల పరిషత్ పాఠశాల, మర్రిగడ్డ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, సనుగుల ప్రాథమిక పాఠశాలలతో పాటు లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ....బాలిక విద్యాభివృద్ధి , స్త్రీ హక్కులు, కుల వివక్షత పై పోరాటం చేశారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వేములవాడ పట్టణంలో ప్రజా ఉపాధి సర్వే

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ ఆధ్వర్యంలో కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సమక్షంలోజాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై శనివారం సర్వే నిర్వహించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా గ్రామంలో కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు .తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే



వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, ఎంపీ ఎస్ఓ తిరుపతి, మున్సిపల్ బిల్ కలెక్టర్ జగదీష్, మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది జ్యోతి, భూదేవి మున్సిపల్ సిబ్బంది ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# యాకయ్య సేవలు హర్షణీయం: ఉద్యమ నేత దామోదర్

వాస్తవం : వరంగల్ ప్రతినిధి

సీనియర్ రేడియోగ్రాఫర్ యాకయ్య రోగులకు అందించిన సేవలు హర్షణీయమని ఉద్యమ నేత దామోదర్ అన్నారు. వరంగల్ మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్ లో రేడియో గ్రాఫర్ గా 40 సంవత్సరాలుగా సేవలందించిన పాకాల యాకయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సభలో కేయూ జేఏసీ చైర్మన్, బీసీ రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథి కత్తెరపల్లి దామోదర్ శాలువా, పూల మొక్కతో సన్మానించారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతభత్యాలు తీసుకోవడమే కాకుండా ప్రజల సేవలో అంకితమై సామాజిక స్పృహతో సేవ చేయాలని అలాంటి వ్యక్తిత్వం ఉన్నటువంటి పాకాల యాకయ్య వైద్య వైద్య సేవలు అందించారు.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గాయపడ్డ విద్యార్థి ఉద్యమకారులను సైతం తన కుటుంబ సభ్యుల్లా తన బృంద సహకారం



తో సేవలందించడం మరువలేదన్నారు. గతంలోయాకయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా, యూనియన్ నాయకునిగా కూడా సేవలు అందించడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు సముద్రాల శ్రావణ్ కుమార్, మెడికల్ అసోసియేషన్ నాయకులు, ఎస్ విజయ్ ప్రభు, మోహన్ గౌడ్, లాయిక్ అహ్మద్, శ్రీకాంత్ రెడ్డి, గజ్జి సంతోష్, కిషోర్, కార్తీక్, కిరణ్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# ఆరోగ్య అవగాహన కల్పించాలి

**వైద్య పరీక్షలు నిర్వహించాలి**
**వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, వైద్య పరీక్షలు నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు, టీబీ, కుష్ఠ తదితర కేసులపై క్షుణ్ణంగా చర్చించారు. జిల్లాలో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి? వారికి ఎలాంటి వైద్య సేవలు, మందులు అందిస్తున్నారో ఆరా తీశారు. టీబీ, కుష్ఠ నిర్ధారణకు కావాల్సిన కిట్లు, మందుల పై ఆరా తీశారు. టీబీ, కుష్ఠ వ్యాప్తితో కలిగే ఇబ్బందులు, ముందస్తు జాగ్రత్తలపై



అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, క్యాన్సర్ పరీక్షలు చేసి తదుపరి చికిత్స అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఎస్ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి డీసీహెచ్ఎస్ రవీందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెల్పుల రవి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



వాస్తవం : అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కన్నారం అనుబంధ గ్రామైన ఇచ్చుల్లపల్లిలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని కె.వి.పి.ఎస్ మండల నాయకులు వెల్పుల రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిడిదొడ్డి సరోజన, విడిదొడ్డి పుష్పాంజలి, కొలుగురి కిష్టయ్య, వెల్పుల నవరత్న, వెల్పుల మరియమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి



వాస్తవం : ఆత్మకూరు

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే చిన్ననాటి నుంచే సమాజంలోని అసమానతలను గమనిస్తూ, ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంచుకున్నారని, కులాధిపత్యం స్త్రీలపై జరుగుతున్న వివక్ష మూడ సాంప్రదాయాల పట్ల ఆమెకు తీవ్ర అసహనం ఉండేదని, అందరికీ సమాన హక్కులు ఉండాలన్న ఆలోచన ఆమె జీవన తత్వంగా మారిందని, ఆమె జీవితమంతా, మహిళా విద్య, సామాజిక న్యాయం, మానవుల హక్కుల కోసం అంకితం చేసి మహిళ విద్య విప్లవానికి పునాది వేసిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నీరుకుళ్ళ పంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి, సర్పంచ్లు,ఉప సర్పంచ్ కిన్నెర ప్రేమ్ చందు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ ,అర్శం బలరాం, మాజీ ఎంపీటీసీ మందపెల్లి రవీందర్, ఉపాధ్యాయులు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు, నద్దునూరి రఘు, మాల మహానాడు మండల అధ్యక్షులు పసుల లక్ష్మినారాయణ, పొనుగోటి సత్యం, న్యాతని ప్రవీణ్, నీలం రాజు అర్శం కుమార్, సూరం రాధ, మహిళా సంఘాల నాయకులు, అంగన్వాడి టీచర్లు, మహిళలు, నాయకులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



## సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్

వాస్తవం : అడ్డగూడూరు

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో పరిశుద్ధ పనులను ప్రారంభించి శ్రమదానంలో పాల్గొన్నారు.గ్రామంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త చెదారం లేకుండా, మురుగు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య లోపం కనిపించకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి భార్గవి, పంచాయతీ కార్యదర్శి నరేష్,ఉపసర్పంచ్ లోకేష్, వార్డు సభ్యులు పయ్యావుల వెన్నెల, రాజశేఖర్ రెడ్డి, సురేష్,నాయకులు గజ్జెల్లి రవి, పరమేష్, రమేష్, బీరప్ప, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



## ఉపాధ్యాయురాలకు సన్మానం

వాస్తవం : వేములవాడ

భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రాథమిక పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలేశ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో ఘనంగా నివాళులు అర్పించారు.మహిళా ఉపాధ్యాయురాలు దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు పులి శారద, లిక్కిడి మంజుల ను ఘనంగా సన్మానించారు.స్వీట్లు పంపిణీ చేశారు. సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే తోడ్పడుతో చదువులకు పునాదులు వేసి మహిళలకు స్వేచ్ఛ కల్పించిన సావిత్రిబాయి పూలే దేశంలోని మొట్టమొదటి ఉపాధ్యాయురాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శెట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, పులి శారద, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కడి మంజుల,పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ గొట్టె రాంబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా తగినంత సరఫరా చేయాలి



వాస్తవం : నడిగూడెం

రైతులు ఇబ్బందులు పడకుండా తగినంత యూరియాను సరఫరా చేయాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్న శ్రీనివాస్ అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో యూరియా పంపిణీ పట్ల రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యూరియా కొరకు వచ్చే రైతులకు నీడ కొరకు టెంట్, మంచినీటి సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు. యూరియా కొరకు రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి మల్సూర్ మాట్లాడుతూ నడిగూడెం, వల్లాపురం, కాగిత రామచంద్రపురం, తెల్లబల్లి పిఏసియస్ కార్యాలయాల్లో 95 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, ఏఈఓ పిచ్చయ్య, వార్డు నాయకులు రాము, రియాజ్ గోపినాథ్, విజయరామారావు, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తరుణ్ రెడ్డి, కోటయ్య, కార్యాలయ సిబ్బంది శ్రీను, ఉపేందర్,ప్రతాప్, సాయి, రైతులు పాల్గొన్నారు.

# స్త్రీ అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలేకి ఘనంగా నివాళులు

## సావిత్రి భాయి పూలె త్యాగం మరువలేనిది

## మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి



వాస్తవం : హత్నూర

హత్నూర మండలంలో దౌల్తాబాద్ సాయి రిషి ఒకేషనల్ కాలేజీలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించిచడం జరిగింది. ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. ముచ్చూరి సాయిలు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశం మొదటి ఉపాధ్యాయురాలు సమాజంలో అసమానతలను రూపుమాపడానికి మహిళల చదువుల కోసం మరియు అసమానతల నిర్మూలన కోసం కృషి చేసిన గొప్ప త్యాగధనురాలు పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది, సావిత్రిబాయి పూలేను విద్యార్థులు యువత అన్ని వర్గాల వాళ్ళు ఆదర్శంగా తీసుకొని నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిషి ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వామి మరియు వారి స్టాఫ్ ఎంఎస్పి అధ్యక్షులు గంధగళ్ళ వీరయ్య మాదిగ, బీఎస్పీ జిల్లా నాయకులు పవన్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ మాదిగ సత్యం మాదిగ విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్గల్ గ్రామ శివారులో చిరుతపులి సంచారం

## భయాందోళనలో ప్రజలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివారులో చిరుతపులి సంచారిస్తుందనే సమాచారంతో కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం హన్మాజీపేట రైస్ మిల్లు సమీపంలో కనిపించిన చిరుతపులి ఇప్పుడు ఎన్గల్ శివారులోని లింబాద్రి ఒర్రె, శ్మశానవాటిక ప్రాంతాలకు చేరుకున్నట్లు పాదముద్రల ద్వారా స్పష్టమవుతోంది. శనివారం ఉదయం స్థానికులు అక్కడ చిరుతపులి పాదముద్రలను స్పష్టంగా గుర్తించడంతో గ్రామస్తుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. అటవీ శాఖ అధికారులు ఇప్పటికే హన్మాజీపేటలో హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, సరిహద్దు దాటి ఎన్గల్ వైపు ప్రవేశించిందనే ప్రచారానికి ఈ పాదముద్రలు బలాన్ని చేకూరుస్తున్నాయి. రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్ళవద్దని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు.

# నర్సింగాపూర్ గ్రామపంచాయతీ నూతన పాలనవర్గానికి సన్మానం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన మరాఠి మల్లిక్, ఉప సర్పంచ్ పూదూరి జీవనరెడ్డి, వార్డు సభ్యులు మల్యాల సుగుణాకర్, దొబ్బల రాజు, యెల్లే బాలకిషన్, ఇల్లంతకుంట హేమలత, చింతపంటి బాపయ్య, తోకల ప్రీతిక, పూదూరి ప్రఫుల్ల, మీడిదొడ్డి పద్మ, చింతపంటి అజయ్ లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జితేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ 2002 తో ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి**
**15 రోజులలో కనీసం 70 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలి**
**ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**
**హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**




వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)
ఎస్ఐఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబిత ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశించారు..ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ మాట్లాడుతూ. .... రాష్ట్రం ఎస్ఐఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటి వరకు కేవలం 41 శాతం మాత్రమే చేసిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70 శాతం మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ 2002 ను ఎస్ఎస్ఆర్ 2025 లింకేజీ ప్రక్రియలు బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ప్రతి బూత్ స్థాయి అధికారి రోజుకు 30 ఎంట్రీలు టార్గెట్ గా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ 2002 ను ఎస్ఎస్ఆర్ 2025 తో లింకేజీ ప్రక్రియ, అదే విధంగా 2002 ఓటర్లతో కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ పూర్తయి అధికారులు వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు.ఎస్ఐఆర్ జాబితా రూప కల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చొప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్ లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ డిఓ లు వెంకటేశ్వర్లు, రాధాబాయి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్- జీరామ్ జీ పథకం

వాస్తవం : రామగిరి
కృషి విజ్ఞాన కేంద్రం వారిచే కల్వచర్ల గ్రామ రైతులకు“ వికసిత భారత్- జీరామ్ జీ పథకం“ పై అవగాహన కల్పించిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి.ఈ సదస్సులోని ముఖ్యంశాలు“వికసిత భారత్- జీరామ్ జీ పథకం“ ప్రతి కుటుంబానికి 125 రోజుల పని హామీ, పని చేస్తే కచ్చితంగా జీతం,వికసిత్ గ్రామ పంచాయత్, నిరుద్యోగ భత్యానికి మరింత బలమైన నిబంధనలు,చెల్లింపు ఆలస్యం అయితే పరిహారం,సాంకేతిక ద్వారా సాధికారత,బలమైన పాలన అంచనాల నిబద్ధత,సమర్థ పాలన,వికసిత భారత్- జీరామ్ జీ పథకం ముఖ్య ఉద్దేశం అని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ అధికారులు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



# కల్మకల్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు



వాస్తవం : మనోహరాబాద్
మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కల్మకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసినట్లు గ్రామ అధ్యక్షులు జున్నోజి రంగాచారి తెలిపారు.ఇందులో భాగంగా శనివారం కల్మకల్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దూరి నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జున్నోజి రంగాచారి,సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి నాయకులు, కార్యకర్తల ఆమోదం మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దండు బాలరాజు ముదిరాజ్,ఉపాధ్యక్షులుగా అజ్జు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ మాపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇర్ఫాన్,కొమ్ము సురేష్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లడ్డు యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరుకల నరసింహ,అన్వర్,దండు సత్యనారాయణ,కనిగిరి కృష్ణ,అమరేందర్,పసుల రమేష్,మల్లేష్ యాదవ్,నాగరాజు యాదవ్,కొత్త కాపు వెంకటేష్,నరేందర్ రెడ్డి,వీరబోయిన శివకృష్ణ ముదిరాజ్,గానుగు వెంకటేష్,దండు రమేష్,శ్యామ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మహిళా విద్యా పితామహి సావిత్రిబాయి పూలే

**జి.ఆనంద్**

వాస్తవం : రాజేంద్రనగర్
19వ శతాబ్దంలో మహిళలకు విద్యను అందించడంలో మార్గదర్శకురాలై మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని నేషనల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి. ఆనంద్ అన్నారు. శనివారం బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా జి. ఆనంద్, సీనియర్ జర్నలిస్టు వర్కాల జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోల్కొండ రాజ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్లకాడి సూర్యం హాజరయ్యారు. మహిళలు ఈరోజు సమాజంలో ముందున్నారంటే అది కేవలం సావిత్రిబాయి పూలే పోరాట ఫలితమే అని అన్నారు. లాలు దర్వాజా వెంకటరమణ గవర్నమెంట్ పాఠశాల, మైలార్దేవ్పల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుండి



మెరిట్ సాధించిన పలువురు విద్యార్థులను సన్మానించి సర్టిఫికెట్లను వారు అందించారు.ఈకార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కే. సుజాత, డి. మాలతి, ప్రియాంక, రాధాకృష్ణ, బిక్షపతి,ప్రసాద్,గోల్కొండ రాజు,నాని, సాయి కృష్ణ, ఉపేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూమి కబ్జా

**రెవిన్యూ అధికారులు చూసి చూడనట్టు**
**పేరుకే పేదల ప్రభుత్వం భూములు**
**ఏసీ రూములు ఫామ్ హౌస్లు**
**ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్.. బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు**





వాస్తవం : హత్నూర

కాసాల గ్రామ శివారులో 336 సర్వే నెంబర్లు లో ఉన్న అసైన్డ్ భూమిని కొన్న అమ్మిన వారిపై చట్టరీత్యా నేరం కేసులు నమోదు చేస్తామని గతంలో హత్నూర మండల తాసిల్దార్ తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ ..గతంలో ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన భూములు ఆ భూములు ఎలా ఆక్రమించుకుంటారని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిని పంట పండించుకోవడానికి మాత్రమే అన్నారు. నూతన భూ చట్టాన్ని ఆసరాగ ప్రాబ్బపాలతో మళ్లీ నూతన పట్టా పాస్ పుస్తకలతో రికార్డులోకి ప్రభుత్వ భూమి రికార్డు లోకి ఎలా మారుతాయి అని అంటున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు నేతల సహాయంతో చక్రం చెప్పి తప్పుడు పాత్రలతో తిరిగి రికార్డులోకి వస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూమిని ఒక వ్యక్తి నోటరీ చేసుకొని అసైన్డ్ ల్యాండ్ అగ్రిమెంట్ చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు గత కొంతకాలం నుండి భూములకు రెక్కలొచ్చిన విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే ప్రభుత్వం భూమి ఖాళీగా కనిపించిందా ఇక అంతే సంగతులు పక్క రికార్డులు మరో పక్క పేదల భూములు కబ్జా కోరల్లో ముంచేస్తున్నారు. కోట్లకు విలువ చేసే భూములను యదేచ్ఛగా కబ్జాకు గురి చేస్తున్నారు కొంత మంది దళారులు ఇప్పుడే అదే పరిస్థితి నెలకొన్ని కాసాల గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు ప్రభుత్వం అధికారుల అండ దండలతో రాజకీయ నాయకుల ప్రమేయంతో యథేచ్ఛగా కబ్జా చేసి రుణములు నిర్మించి బిల్డింగ్స్ గ్రామపంచాయతీ పర్మిషన్లు లేకుండా చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అసైన్మెంట్ పేరుతో కబ్జా చేయగా మరి కొంత మంది డూప్లికేట్ డాక్యుమెంట్ సృష్టించి ప్రభుత్వం భూములు పోగా వేశారు. దీనికి ప్రధాన సూత దారులు రెవెన్యూ ఆఫీసర్లు కారణం అంటున్న బహిరంగ ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పలుమార్లు కంప్లైంట్లు ఇచ్చిన పట్టించుకోని రెవెన్యూ యంత్రం గత ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూమి ప్రభుత్వ భూమి కేటాయించిన భూమి పట్టేదారి ఉన్నారా లేదా ఇతరులు ఉన్నారా అని చెప్పిన పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూములు అమ్మిన కొన్న చట్టరీత్యా నేరమని తెల్చి చెప్పిన ప్రభుత్వం అసైన్మెంట్ భూములు పట్టా గా ఎలా మారుతున్నాయని అన్నారు ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ లోపల డైరీ ఫార్మ్ బిల్డింగ్ కట్టుకోవడంతో చూసి చూడనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అంటూ కాసాల గ్రామ ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం భూమిని భూమిని చర్చించి ప్రభుత్వం భూములో నిర్మించిన ఫామ్ హౌస్ ను తొలగించి వేయాలని గ్రామ ప్రజలు అంటున్నారు. నిర్మాణాలు చేసిన వారిపై చట్టరిత చర్యలు చేపట్టి కబ్జాకు గురైన ప్రభుత్వం భూమిని కాపాడాలని అంటూ కాసాలా గ్రామం ప్రజలు అధికారులను కోరారు.

# అన్నారానికి ఊరట - వానరాలు అడవి బాట..ఎన్నికల హామీ అమలు

**కోతులను తరలించి మాట నిలబెట్టుకున్న సర్పంచ్**





వాస్తవం : తుంగతుర్తి

ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తుంగతుర్తి మండలం అన్నారం గ్రామ సర్పంచ్ కుచాల శ్రీనివాస్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు. గత నెలలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, గ్రామంలో తీవ్ర సమస్యగా ఉన్న కోతుల బెడదను నివారిస్తానని ఆయన తన ఎన్నికల ప్రణాళికలో (మేనిఫెస్టోలో) హామీ ఇచ్చారు. తనను గెలిపిస్తే కోతులను ఊరి నుండి పంపించేస్తానని ప్రజలకు మాటిచ్చారు.ఆ మాటకు కట్టుబడి, శనివారం గ్రామ పాలకవర్గ సభ్యుల సహకారంతో కోతులను పట్టించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "ఎన్నికల్లో గెలిపిస్తే కోతులను పట్టిస్తానన్న మాటకు కట్టుబడి ఉన్నాను. అందుకే ఒక్కో కోతిని పట్టించడానికి రూ. 250 చొప్పున వెచ్చించి వాటిని బంధించాం. పట్టుకున్న కోతులను ఇక్కడికి సుమారు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న వరంగల్ అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టేందుకు స్వయంగా వెంట వెళ్లి పర్యవేక్షించాం," అని తెలిపారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు, కడారి సుకన్య, మరికంటి జానకమ్మ మరియు గ్రామస్తులు దేవదాసు, రాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండేపల్లిలో చదువుల తల్లి జయంతి



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పాఠశాలలను ధైర్యంగా నిర్వహించి బాలికల కోసం పాఠశాలలను స్థాపించారన్నారు. సావిత్రిబాయి స్వయంగా స్త్రీలలో చైతన్యాన్ని పెంపొందించేందుకు మహిళా సేవ మండల ని కూడా ప్రారంభించారు. సావిత్రి పూలే జీవితంలో ఉపాధ్యాయులకు సామాజిక కార్యకర్తలకు ఒక నిరంతర స్ఫూర్తి అని కొనియాడారు. అన్ని వర్గాల స్త్రీలు ఓనమాలు దిద్దలేని అజ్ఞానం మూఢనమ్మకాలతో రాజ్యమేలుతున్న అంధకార యుగంలో 1848 జనవరి 1న బాలికల పాఠశాలలను ప్రారంభించారు. తన కృషి వల్ల విద్య నేడు ఎందరికో ఆదర్శప్రాయంగా మారిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారిందన్నారు.అనంతరం మహిళా ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం






వాస్తవం : అడ్డగూడూరు

ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మండల పరిధిలోని చౌళ్లరామారం గ్రామానికి చెందిన మెట్టు మనోహర్ రెడ్డి బంగారు పతకం సాధించాడు.డబ్ల్యూ పిసి రాష్ట్ర పోటీలు పాల్గొని కాంస్య పథకం గెలుచుకొని న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మెట్టు మనోహర్ రెడ్డి చదువుతున్న యూనివర్సిటీ పీజీ కాలేజ్ సికింద్రాబాద్ ప్రిన్సిపల్ కవితాదేవి శనివారం మనోహర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ పోటీల్లో బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకోవడం ఆనందంగా ఉందని మనోహర్ రెడ్డి తెలిపాడు. ఈ సందర్భంగా అతడిని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

# సావిత్రిబాయి పూలే,మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘ నాయకులు

వాస్తవం : పెద్దపల్లి

ప్రతినిధిజాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్,ఆకుల స్వామి వివేక్ పటేల్,పెద్దపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మనోజ్ గౌడ్,బీసీ జెఏసి రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్ నేత ఆధ్వర్యంలో 195వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రం,పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాల సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.195వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ పెద్దపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మనోజ్ గౌడ్,బీసీ జెఏసి రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్ నేత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని పెద్దపల్లి బస్టాండ్ కు పెద్దపల్లిలో నిర్మాణం




అయ్యే బస్ డిపోకు మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల పేరు పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ఆత్మ గౌరవం రాజ్యాధికారం కోసం బీసీ సంఘాలన్నీ కలిసి పని చేస్తాయని సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు,కవి రచయిత భాస్కర్ యాదవ్,బీసీ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ రాజేశం పటేల్,రాజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారాం వైద్యానికి రూ. 2 లక్షల ఎల్వోసీ అందజేత

వాస్తవం : మోర్తాడ్

నిరుపేదలకు ఆపద కాలంలో అండగా నిలుస్తూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తన ఉదారతను చాటుకున్నారు. కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన కండ్లి పోసాని గంగారాం అనే వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2,00,000 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) మంజూరు చేయించి బాధితుడి కుటుంబానికి భరోసానిచ్చారు.ఉప్లూర్ గ్రామానికి చెందిన గంగారాం గత కొంతకాలంగా కాలి గాయంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరిన ఆయనకు ఆపరేషన్ అవసరమని వైద్యులు సూచించారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో వైద్య సహాయం కోసం బాధితుడి కుటుంబ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించారు.వెంటనే స్పందించిన సునీల్ కుమార్, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.




2 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించారు. ఈ ఎల్వోసీ పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.కుటుంబ సభ్యుల కృతజ్ఞతలుఅత్యవసర సమయంలో స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం భారీ ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ముత్యాల సునీల్ కుమార్ కి, అలాగే పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గంగారాం కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులా?

వాస్తవం : వనంపల్లి

రాజేంద్రనగర్.ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులు చేయడం కార్మికుల హక్కులను కాలరాస్తున్నట్లు ఉందని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కమిటీ చలో అసెంబ్లీకి పిలుపునివ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో వనంపల్లి జయపాల్ రెడ్డిని ఉదయం ఐదు గంటలకే ముందస్తు అరెస్టు చేసిన మైలార్దేవ్ పల్లి పోలీసులు. సొంత పూచికత్తుపై మధ్యాహ్నం రెండు గంటలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. డ్రైవర్లకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 12000 ఇస్తానన్న హామీని గుర్తు చేశారు. ఈరోజు వరకు కూడా ఒక్క ఆటో డ్రైవర్ కి ఈ హామీ అమలు కాలేదని వాపోయారు. ఆటో, రవాణా రం



గ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం వలన నష్టపోతున్న డ్రైవర్ల అవస్థలను గుర్తించి వారిని ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి మాటలను నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అంజి, మహేష్ యాదవ్, నిరంజన్, మాధవులు, రాజు, గోపాల్, రాజేష్, వెంకటేష్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జోనల్ కమిషనర్‌తో సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్



వాస్తవం : జూబ్లీహిల్స్

జిహెచ్ఎంసి పరిధిలో వివిధ హోదాల స్థాయి ఆఫీసర్లను తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే బదిలీ ప్రక్రియ చేపట్టింది ఆ ప్రక్రియలో భాగంగా నూతనంగా ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులయ్యారు డాక్టర్ ప్రియాంక అలా( ఐఏఎస్ ). నూతనంగా నియమితులైన డాక్టర్ ప్రియాంక ఆలా ( ఐఏఎస్ ) ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి,పూల బొకే అందించి, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ వర్కర్, అందరినీ కలుపుకొని పోయే వారి శ్రీవారు వనం శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి




వాస్తవం : కోదాడ

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కోదాడ పట్టణంలోని సిటీ సెంట్రల్ స్కూల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మోటార్ వాహనాల విభాగం, కోదాడ యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ ఎంవిఐ, జిలాని షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు, హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలు పాటించడం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండటం ప్రాణ రక్షణకు కీలకమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ ఏఎంవిఐ, జి.ఆర్. చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్స్‌డేగా ప్రకటించడంపై డిబిఎఫ్ హర్షం



డి బి ఎఫ్ హన్మకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్

వాస్తవం , హనుమకొండ, జనవరి 03:
అణగారిన వర్గాలకు చదువు చెప్పిన సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం మహిళా టీచర్స్ డే గా ప్రకటించి,అధికారికంగా జయంతిని నిర్వహించాలని నిర్ణయించడంపై దళిత బహుజన ఫ్రంట్ హన్మకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వాలు సావిత్రీబాయి పూలే త్యాగాలను గుర్తించకుండా వివక్ష చుపాయని,ఐతే ఆమె గొప్పదనం ఎప్పటికి ప్రజల గుండెల్లో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది బి.సారంగపాణి,డిబిఎఫ్ 65వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి.కిరణ్,రాజారపు.హెల్సిన నిస్సీ,నాయకులు చుంచు సాయిచరణ్,బి.గణేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడి మాతృమూర్తికి

# సర్పంచ్ ఉమారాణి వెంకన్న నివాళి

వాస్తవం:మాడుగులపల్లి:
మాడుగులపల్లి మండల పరిధి సీత్య తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాంకుడోత్ శ్రీను నాయక్ మాతృమూర్తి జీజా శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రాయరాపు ఉమారాణి వెంకన్న మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ సైదా, వార్డ్ మెంబర్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఆపద్బాంధవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



వాస్తవం: మాడుగులపల్లి:
మండలంలోని కన్నెకల్ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. దేశానికి తొలి మహిళా అధ్యాపకురాలు మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహనీయులకు నివాళులర్పిస్తూ రక్తదాన కార్యక్రమం నిర్మించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు నల్గొండకు చెందిన రక్ష బ్లడ్ సెంటర్ వారు రక్తదానం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ సర్నాల నాగరాజు మాట్లాడుతూ నేటి యువత ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుల సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏఏ పిసి చైర్మన్ మారేపల్లి లక్ష్మి రెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాటేపల్లి కొండల్ వార్డ్ సభ్యులు అఖిల్ రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశికుమార్ ఉపాధ్యక్షులు గణేష్ సభ్యులు బంధారపు నరేష్ గంటెకంపు తేజ కొండేటి నవీన్ పగిడిమర్రి హరి కాటేపల్లి మల్లేష్ స్వర్ణాల రమణ రమేష్ రంజిత్ వర్ధన్ మణి సాయి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి



వాస్తవం : చందుర్తి
చందుర్తి మండలం ఆశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తీగల నర్సవ్వ(70) అనే వృద్ధరాలి అగ్నిప్రమాదానికి గురై గాయాలతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతు శనివారం మృతి చెందినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.....నర్సవ్వ తన ఇంటిలో పొయ్యిలో మంట ఊదుతుండగా ప్రమాదవశాత్తూ ఆమె వేసుకున్న నైటీకి నిప్పు అంటుకొనగా కాలిన గాయాలతో వరంగల్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతు ఆసుపత్రి లో మృతి చెందిందని, మృతురాలి కూతురు మెరుపుల దేవలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు.

# తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే



## గుడిసె యాదయ్య

వాస్తవం : రాజేంద్రనగర్
పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని రాజేంద్రనగర్ సర్కిల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు గుడిసె యాదయ్య అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘసంస్కర్తగా, స్త్రీలు, దళితుల విద్య హక్కుల కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు పంబాల రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్యాసారం శంకరరావు మాదిగ, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు గొడుగు సంజీవ, దళిత రత్న పత్యార నరసింహ, కృష్ణమాచారి, యాదయ్య,రాధాకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కావలెను
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిభార్భయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను
రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు
కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110

స్వంత పార్టీ
ఎమ్మెల్యేల ప్రవర్తనపై
సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



# సభకు రండి.. తేల్చుకుందాం

## బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

**సభకు రాకుండా తప్పించుకు తిరుగుతున్నారు**

**తోలుతీస్తామని.. ఇప్పుడేమో కుంటిసాకులా**

**కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు?**

**బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు.**



**హైదరాబాద్, జనవరి 3 :**

బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలా లపై చర్చిస్తున్నామని స్పష్టం చేశా రు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయి నా తాము సభకు రామని వెళ్లిపో యారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పా టు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మం త్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తా ము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# ఎమ్మెల్యేల ప్రవర్తనపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగుతున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# అసెంబ్లీలో సీఎం అబద్ధాల వరద

**అత్యంత జుగుప్సాకరంగా వ్యాఖ్యలు**

**నిండు సభలో 'భడివే' వంటి బూతు పదాలా?..'నాలుక కోస్తా' అంటూ నేరప్రవృత్తి మాటలా?**

**స్పీకర్ వారించకపోవడం దురదృష్టకరం : హరీశ్**



**హైదరాబాద్, జనవరి 3 :** అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి అబద్ధాల వరద పారించారని, నిండు సభలో ఆయన చేసిన అసభ్యకరమైన, అత్యంత జుగుప్సా కరమైన మాటలను తెలంగాణ సమాజం క్షమించదని బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'నేడు అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి అత్యంత జుగుప్సాకరమైన, అసభ్యకరమైన భాషలో అబద్ధాల వరద పారించాడు. అసెంబ్లీలో అబద్ధాలకు ఆస్కారం లేదంటూనే ఆసాంతం అబద్ధాలనే ప్రయోగించాడు' అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీవేదికగా 'భడివే' వంటి పరమ బూతుపదాన్ని ప్రయోగించిన రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రకమైన రేవంతు బూతు భాషను సభ్యసమాజం క్షమించదని అన్నారు. నిండు సభలో సీఎం హోదాలో నాలుక కోస్తానంటూ హింసాత్మకమైన, నేరప్రవృత్తితో అసెంబ్లీలో మాట్లాడటం రేవంత్ రాజకీయ నీచత్వానికి పరాకాష్ట అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అతి వికృతంగా, సభ్య సమాజం తలదించుకునేలా యథేచ్ఛగా బూతులు ప్రయోగిస్తుంటే స్పీకర్ వారించకపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ న్యాయపోరాట ఫలితంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై ఎన్జీటీ స్టే ఇస్తే అది తన గొప్పగా రేవంత్ ప్రచారం సిగ్గు చేటని దుయ్యబట్టారు. ఇరిగేషన్ విషయాల్లో రేవంత్‌కు బేసిక్ నాలెడ్జ్ లేదనే విషయం రుజువైందన్నారు.